క్లుప్తంగా

ద్విచక్ర వాహనదారులకు అవగాహన



మాట్లాడుతున్న ఎస్‌ఐ మల్లికార్జున

పొదిలి: స్థానిక చిన్న బస్టాండ్ సెంటర్‌లో శనివారం రాత్రి ద్విచక్ర వాహనదారులకు ఎస్‌ఐ మల్లికార్జున ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనాలు పార్కు చేసుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించి వాహనం నడపటం ద్వారా ప్రమాద సమయంలో రక్షణ ఉంటుందని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపటం చట్టరీత్యా నేరమన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయన్నారు. ట్రిపుల్ రైడ్, సరైన పత్రాలు లేకుండా ఉంటే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

ఆర్యవైశ్య మహాసభ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడిగా నాగరాజు



చాటకొండ నాగరాజు

మార్కాపురం: ఆర్యవైశ్య మహాసభ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడిగా మార్కాపురం పట్టణానికి చెందిన చాటకొండ నాగరాజును నియమిస్తూ అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ ఉత్తర్వులు ఇచ్చారు. నాగరాజు ప్రస్తుతం ఆర్యవైశ్య యువజన సంఘం నాయకునిగా ఉన్నారు. ఆయన తండ్రి రామయ్య శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానం చైర్మన్‌గా, ఆయన సోదరుడు చంద్ర ప్రస్తుతం కౌన్సిలర్‌గా ఉన్నారు. ఈ పదవి వచ్చేందుకు సహకరించిన మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, ఎంఎస్ఎంఈ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మేడా వెంకట బద్రీనాథ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం



కంటి పరీక్షలు చేస్తున్న శాంతిరామ్ వైద్యులు

పెద్దదోర్నాల: దాతల సహకారంతో వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమని వైఎస్సార్ సీపీ మండల నాయకుడు గుమ్మా యల్లేష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఫాదర్ ఫెర్రర్ ఆడిటోరియంలో సన్నిధి రాజారావు హేమ ఆదరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మెగా కంటి వైద్య శిబిరం, గుండె (ఈసీజీ) చెకప్, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యల్లేష్ మాట్లాడుతూ సన్నిధి రాజారావు హేమ ఆదరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. సర్పంచ్ చిత్తూరి హారిక మాట్లాడుతూ సన్నిధి రాజారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏదో ఒక కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల నుంచి దాదాపు 200 మంది వృద్ధులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో నంద్యాల శాంతిరామ్ మెడికల్ కాలేజ్, జనరల్ హాస్పిటల్ కంటి ఆస్పత్రి వైద్యులు పరీక్షలు చేశారు. వారిలో శస్త్ర చికిత్స కోసం 100 మందిని ఎంపిక చేసి వారిని నంద్యాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ పరపతి సంఘ అధ్యక్షుడు వెన్నా కాశిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్య, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, పంచాయతీ ఈఓ మోహనరావ్, సన్నిధి కిశోర్‌కుమార్, సన్నిధి కరుణాకర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు ఎమ్మెల్యే అన్నా శంకుస్థాపన

అర్ధవీడు (కంభం): మండలంలోని మొహిద్దీన్ పురంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే అన్నా రాంబాబు శనివారం భూమిపూజ చేశారు. రూ.15 లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

త్యాగమూర్తులను స్మరించుకోవాలి



ఇనమనమెళ్లూరులో పాల్గొన్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, ఈఓపీఆర్‌డీ, గ్రామస్తులు



కొత్తకోటలో విశ్రాంత జవాన్లను సన్మానిస్తున్న ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి దంపతులు, ఎంపీడీఓ

- ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో ఎంపీపీ వాకా అరుణ

మద్దిపాడు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నా భూమి - నా దేశం, నేలతల్లికి నమస్కారం - వీరులకు వందనం కార్యక్రమాన్ని మండలంలోని ఇనమనమెళ్లూరు గ్రామంలో శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ ధనుంజయ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు నా భూమి - నా దేశం కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని వారం ముందు నుంచే నిర్వహించడం అభినందించదగిన విషయమన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల త్యాగాలు మరువలేమన్నారు. వారిని, వారి త్యాగాలను నిత్యం స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారత పౌరునిపై ఉందని ఆమె తెలిపారు. ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ సుబ్బారావు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామస్తులు, సచివాలయ కార్యదర్శి విజయ పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు మండలంలో...

నాగులుప్పలపాడు: మండలంలోని పోతవరం, కొత్తకోట గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. వీరుల స్థూపాలకు హారతిచ్చి త్యాగధనుల జీవితాలకు గుర్తుగా ప్రతిజ్ఞ చేశారు. కొత్తకోట గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన చిన్నం సురేష్, రమేష్ సోదరులు మిలటరీలో పని చేసి విశ్రాంత ఉద్యోగులుగా ఉండగా వారికి శాలువాలు కప్పి ఎంపీపీ సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జయమణి, సర్పంచ్‌లు శీలం రేణుక సురేష్, చిన్నం సుజాత సురేష్, ఏపీడీ వెంకటస్వామి, ఎంపీటీసీ పాద పవన్, పోలినేని కోటేశ్వరరావు, ఏపీఓ రవిబాబు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే టీజేఆర్ శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

చీమకుర్తి: మండలంలోని మైనంపాడు-సంతనూతలపాడు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు శనివారం శంకుస్థాపన చేశారు. రూ.61 లక్షలతో ఈ రోడ్డు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా స్థానిక నాయకులు తన దృష్టికి తీసుకురాగా నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బీ విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, మైనంపాడు సర్పంచ్ డి.రమణమ్మ, ఎంపీటీసీ నాగరాజకుమారి, గొడుగు కాలేషా, మాదాల నర్సయ్య, బొల్లినేని కృష్ణయ్య, జీ సుబ్బారావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌పీ స్కాలర్‌షిప్‌నకు పేస్ విద్యార్థుల ఎంపిక



స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థులతో కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, తదితరులు

ఒంగోలు టౌన్: నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ (ఎన్ఎస్‌పీ) స్కాలర్‌షిప్‌నకు పేస్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు 77 మంది ఎంపికవడంతో శనివారం కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ వారిని అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ.50 వేల చొప్పున నాలుగేళ్లపాటు అందజేస్తారని తెలిపారు. ఇంటర్మీడియట్, బీటెక్‌లో విద్యార్థులు చూపిన ప్రతిభ ఆధారంగా స్కాలర్‌షిప్‌నకు ఎంపిక చేసినట్లు వివరించారు. దేశంలోని ఏ కళాశాలకు చెందిన విద్యార్థులూ ఇంత పెద్ద సంఖ్యలో ఈ స్కాలర్‌షిప్‌లకు ఎంపికవలేదని తెలిపారు. ఈ ఘనత సాధించిన పేస్ కాలేజీ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. గత నాలుగు సంవత్సరాలుగా పేస్ విద్యార్థులు వివిధ సంస్థల నుంచి రూ.7 కోట్ల మెరిట్ స్కాలర్‌షిప్‌లు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి తెలిపారు. కార్యక్రమంలో అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, ఏఓ ఎం.రమణబాబు, స్కాలర్‌షిప్ ఇన్చార్జి కె.సాజన్‌కుమార్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

శ్రీగిరి ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్‌గా ఝాన్సీరాణి



శ్రీగిరి ధర్మకర్తల మండలి నూతన చైర్‌పర్సన్ ఝాన్సీరాణి

ఒంగోలు మెట్రో: స్థానిక శ్రీగిరి వెంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్‌గా ఆలూరు ఝాన్సీరాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీగిరి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఆలూరు వెంకటరమణారావు గత నెల 30న మరణించడంతో దేవస్థాన ధర్మకర్తలు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆలూరు వెంకటరమణారావు సతీమణి ఆలూరు ఝాన్సీరాణిని శ్రీగిరి ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఝాన్సీరాణి అధ్యక్షతన వెంకటరమణారావు సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలూరు ఝాన్సీరాణితో పాటు ధర్మకర్తల మండలి ప్రతినిధులంతా ఆలూరు వెంకటరమణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీరాణి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ఆలూరు వెంకటరమణారావు చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని కుర్తాళం సిద్ధేశ్వరీ పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీస్వామి ఆశీసులు, ధర్మకర్తల మండలి సభ్యుల తోడ్పాటు, భక్తుల సహాయ సహకారాలతో శ్రీగిరి ఆలయాన్ని ఆధ్యాత్మికంగా మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు లక్ష్మీకుమారి, ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు శ్రీనివాస చరణ రాజీవ్, ఆలూరు జై శంకర్ తదితరులు పాల్గొన్నారు.

29 నుంచి శ్రీగిరి పవిత్రోత్సవాలు...

ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు శ్రీగిరి వెంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఝాన్సీరాణి తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మంత్రి సురేష్‌ను సన్మానించిన సెర్ప్ ఉద్యోగులు



మంత్రి సురేష్, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను సన్మానిస్తున్న సెర్ప్ ఉద్యోగులు

యర్రగొండపాలెం: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగులకు జీతం పెంచుతూ జీవో నంబర్ 64 విడుదల చేసిన సందర్భంగా వారు శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. 23 శాతం జీతాన్ని పెంచుతూ జీవో విడుదల చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. డీఆర్‌డీఏ-వైఎస్సార్ క్రాంతి పథం ఏరియా కో ఆర్డినేటర్ కె.లక్ష్మీరెడ్డి, ఏపీఎంలు వెంకటయ్య, పోలయ్య, కృపమ్మ, శ్రీనివాసులు, ఎడ్వర్డ్, సీసీలు షేక్ ఇబ్రహీం, వై.జ్యోతి, నాగయ్య, శ్రీనివాసులు, ఆశీర్వాదం పాల్గొన్నారు.

కార్పొరేటర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే టీజేఆర్



కార్పొరేటర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్

చీమకుర్తి: వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు భార్య, ఒంగోలు 38వ డివిజన్ కార్పొరేటర్ గోలి లక్ష్మీకోటేశ్వరమ్మను సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు శనివారం ఒంగోలులోని వారి నివాసంలో పరామర్శించారు. లక్ష్మీకోటేశ్వరమ్మ మోకాళ్ల ఆపరేషన్ చేయించుకోవడంతో ఆమె ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, తదితరులు ఉన్నారు.

గొప్ప కళాకారుడు.. బండారు



రామారావుకు నివాళులర్పిస్తున్న శాంతారావు, గ్రామస్తులు

అల్లూరు (కొత్తపట్నం): పౌరాణిక నాటకాల్లో సత్య హరిశ్చంద్ర నాటకానికి వన్నె తెచ్చిన గొప్ప కళాకారుడు బండారు రామారావు అని ఎంపీటీసీ సభ్యుడు, సీనియర్ కళాకారుడు మిట్నసల శాంతారావు కొనియాడారు. అల్లూరు గ్రామంలో కళాకారుల ఆధ్వర్యంలో శనివారం బండారు జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాంతారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో సత్యహరిశ్చంద్ర, చింతామణి వంటి పౌరాణిక నాటకాలు ప్రదర్శించి గొప్ప పేరును రామారావు తెచ్చుకున్నారన్నారు. ఆ రోజుల్లో బండారు నాటకాలంటే ఎంతో మంది హాజరయ్యేవారని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఒక నిముషం పాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో వీఆర్వో సుబ్బారావు, విజయ్, సురేంద్ర, పోలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్ల పరిశీలన



గ్రావెల్ రోడ్లను పరిశీలిస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ పీడీ శీనారెడ్డి, ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి

కొత్తపట్నం: మండలంలో నిర్మిస్తున్న గ్రావెల్ రోడ్లను ఎన్ఆర్ఈజీఎస్ పీడీ శీనారెడ్డి, ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి శనివారం పరిశీలించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సమకూర్చిన పొక్లెయిన్‌తో నెల రోజుల నుంచి చేస్తున్న పనులను వారు పరిశీలించారు. గ్రావెల్ రోడ్లు వేయడానికి ముందుగా చెట్లు, పిచ్చిమొక్కలు తొలగించి డొంకలు ఎత్తుపల్లాలను లెవలింగ్ చేసేందుకు ఎంపీ మాగుంట పొక్లెయిన్‌ను ఉచితంగా ఏర్పాటు చేశారని వారు తెలిపారు. తద్వారా కాంట్రాక్టర్ కూడా ముందుకు రావడంతో గ్రావెల్ రోడ్లు పూర్తవుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. పాదర్తి ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి ఇరిగేషన్ చెరువు వరకు, రంగాయపాలెం ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి ఇరిగేషన్ చెరువు వరకు నిర్మాణంలో ఉన్న గ్రావెల్ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లంకపోతు మాట్లాడుతూ ఇరిగేషన్ చెరువు కట్టపై కూడా గ్రావెల్ రోడ్డు వేయాలని పీడీ దృష్టికి తీసుకెళ్లారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారి అనుమతి తీసుకున్న తర్వాత రోడ్డు వేయాలని అధికారులను పీడీ ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ జేఈ చంద్రశేఖర్, దొడ్ల రాజు గోపాల్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు కంచరగుంట్ల అనిల్ తండ్రి శ్రీనివాసరావు కొండమూరు గ్రామం, టి.పంగులూరు మండలం అనువారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది.

నా క్లయింట్లు క్రింది షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేయదలచినారు సదరు ఆస్తి పి.రత్నకర్ అలియస్ రత్నకర్‌రెడ్డి గారు Reg Sale deed DNo 1629/2001 కొనుగోలు చేసినారు. దర్మిలా సదరు ఆస్తిని కె. లక్ష్మీగారికి Reg DNo. 866/2019 కి అమ్మినారు వారి దర్మిలా సదరు ఆస్తిని పి.అవినాశ్‌కు Reg Sale Deed No. 1562/2021 కొనుగోలు చేసినారు. దర్మిలా ఆమె పి. కిషోర్ బాబుకు విక్రయించినారు D.No. 4835/2022 గా ఆయనదగ్గర నుండి నా క్లయింట్ కొనుగోలు చేయదలచినారు ఎవరికి ఎటువంటి అభ్యంతరములు ఉన్న క్రింది అడ్రసుకు తెలుపవలెను.

షెడ్యూలు : ప్రకాశం జిల్లా, SN Padu SRO - పేర్నమిట్ట - Plot No 565 - విస్తీర్ణము 134.73 Sq yads Of site కి హద్దులు : తూ : Plot No. 564 ద: Plot No. 565 నిల్వస్థలము, ప: 35 అడుగుల రోడ్డు, ఉ: Plot No. 566.

ఒంగోలు
తేది : 12-08-2023

R.V.S భరద్వాజ, లాయర్, ఒంగోలు, 9493781705

నేడు గుజ్జుల శత జయంతి

- హాజరుకానున్న జర్మనీ పార్లమెంట్ సభ్యుడు గుజ్జుల రవీంద్ర



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ నారాయణ

ఒంగోలు టౌన్: ఆదర్శ కమ్యూనిస్టు, స్వాతంత్ర్య పోరాట యోధుడు, మాజీ ఎంపీ గుజ్జుల యలమందారెడ్డి శత జయంతి ఉత్సవాలను ఆదివారం ఒంగోలు నగరంలోని బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్. నారాయణ తెలిపారు. శనివారం స్థానిక మల్లయ్యలింగం భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శత జయంతి ఉత్సవాల్లో భాగంగా భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎన్నికల సంస్కరణలు, దామాషా ఎన్నికల ఆవశ్యకత అనే అంశంపై సీపీఐ పార్లమెంటరీ నాయకుడు బినయ్ విశ్వం స్మారకోపన్యాసం చేస్తారని చెప్పారు. 25 ఏళ్ల పాటు జర్మనీ మేయర్‌గా పనిచేసి ప్రస్తుతం జర్మనీ పార్లమెంట్ సభ్యునిగా ఉన్న గుజ్జుల రవీంద్ర, తదితరులు హాజరవుతారని తెలిపారు. ఆదివారం సాయంత్రం గ్రామీణ వ్యవసాయ కార్మికుల స్థితిగతులు అనే అంశంపై నిర్వహించే సెమినార్‌లో బీకేఎంయూ జాతీయ కార్యదర్శి ఏ రామమూర్తి ప్రసంగిస్తారని తెలిపారు. విలేకరుల సమావేశంలో పీవీఆర్ చౌదరి, వడ్డే హనుమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాకాహారంతో ఆరోగ్యానికి మేలు



శాకాహారంపై అవగాహన ర్యాలీ

కొమరోలు: ప్రతి మానవుడు శాకాహారం తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని శివసాయి పిరమిడ్ ధ్యాన కేంద్రం మాస్టర్ సుబ్బారావు తెలిపారు. స్థానిక శివసాయి పిరమిడ్ ధ్యాన కేంద్రం నుంచి ప్రధాన రహదారి మీదగా శాకాహారం తీసుకుంటే ఆరోగ్యానికి మేలని కోరుతూ శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి నెలలోని 2వ శనివారం శాకాహార దినోత్సవంగా పరిగణించి ప్రజలకు శాకాహారంపై పిరమిడ్ ధ్యానకేంద్రంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శాకాహారంలో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని, తప్పనిసరిగా వాటినే తీసుకోవాలని ప్రజలకు సూచించారు. గంగినాయుడు, వెంకటేశ్వర్లు, జయరామయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా రంగనాథన్ జయంతి

ఒంగోలు మెట్రో: స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థలో శనివారం లైబ్రేరియన్ డే సందర్భంగా ఎస్.ఆర్.రంగనాథన్ 131వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యదర్శి బొమ్మల కోటేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

ఒంగోలు డివిజన్

9010224456 90103 57744
90102 02762 90102 02856

Office mail : sakshiongads@gmail.com

వైభవంగా కళ్యాణం



మార్కాపురం టౌన్: ప్రత్యేక అలంకరణలో చెన్నకేశవస్వామి



కొనకనమిట్ల: రేగడపల్లిలో అలంకరణలో శ్రీవారు

మార్కాపురం టౌన్: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి శాంతి కళ్యాణం అర్చకులు శనివారం కన్నులపండువగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూలవిరాట్‌కు అర్చకులు, అర్చక బృందం ఆధ్వర్యంలో అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం, అర్చన, అష్టోత్తర పూజలు నిర్వహించింది. రాజ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉదయం 11 గంటలకు ఆలయ మధ్య రంగ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ప్రత్యేక పూల అలకరణలో ఉభయ దేవేరులతో చెన్నకేశవ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించారు. వేద మంత్రాల మధ్య చెన్నకేశవ స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. చెన్నకేశవుని శాంతి కళ్యాణానికి ఉభయ దాతలు కళ్యాణ ఉత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారి కళ్యాణాన్ని భక్తుల మధ్య వైభవంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ఈవో జి.శ్రీనివాసరెడ్డి, చైర్మన్ పి.కేశవరావు, ధర్మకర్తలు, గౌరవాధ్యక్షుడు రామడుగు కోటేశ్వరరావు, కోశాధికారి పెరుమాళ్ల కోటేశ్వరరావు, కార్యదర్శి రామడుగు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

శ్రీవారికి ప్రత్యేక పూజలు

కొనకనమిట్ల: గోవిందా..గోవిందా అంటూ మండలంలోని ప్రసిద్ధ క్షేత్రం వెలుగొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారికి భక్తులు నైవేద్యాలు సమర్పించి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ప్రసాదాచార్యులు శ్రీలక్ష్మీ అలివేలు మంగా వెలుగొండ వెంకటేశ్వరస్వామి వార్లను పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. మండలంలోని వాగుమడుగు పంచాయతీ రేగడపల్లి గ్రామం వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోవిందా..గోవిందా అంటూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వెంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు అర్చనలు, అభిషేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు వెన్నపూస పెద్దపుల్లారెడ్డి, వసంత, దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు విజయకాంత్‌శర్మ భూదేవి, శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామి వార్లను పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్లు అయిన ప్రకాశంజిల్లా, ఒంగోలు మండలం, ముక్తినూతలపాడు గ్రామకాపురస్థులు, శ్రీ సూదనగుంట కోటయ్య గారి కుమారుడు (1) విశ్వేశ్వరరావు, శ్రీ సూదనగుంట హనుమంతరావు గారి కుమారుడు (2) కోటేశ్వరరావు, (3) శ్రీ సూదనగుంట పాండురంగారావు గారి కుమార్తె శ్రీమతి పాములపాటి అనురాధ, శ్రీ చింతపల్లి రాఘవులు గారి కుమార్లు (4) సుబ్బారావు, (5) వెంకట్రావు, (6) వెంకట చలపతిరావు, శ్రీ చింతపల్లి శేషయ్య గారి కుమారుడు (7) కోటయ్య, శ్రీ ఉప్పుటూరి మునలయ్య గారి కుమార్లు (8) కోటయ్య, (9) వీరాస్వామి, శ్రీ సూదనగుంట రత్తయ్య గారి కుమారుడు (10) నాగార్జున ప్రసాదరావు, శ్రీ బోడపాటి పిచ్చయ్య గారి కుమారుడు (11) సుబ్బారావు, శ్రీ బోడపాటి పుల్లయ్య గారి కుమారుడు (12) అజయ్‌బాబు, శ్రీ బోడపాటి వెంకయ్య గారి కుమారుడు (13) వెంకట సుబ్బారావు, శ్రీ బోడపాటి సూరయ్య గారి కుమారుడు (14) హరిబాబు, అనువార్లు మాకు యిచ్చిన సమాచారము మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా--

ప్రకాశంజిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ లిమిట్స్, త్రోవగుంట గ్రామములో, మా క్లయింట్లులో నెం.1 టు 3 వార్లకు వారి పూర్వీకుల ద్వారా సంక్రమించిన సర్వే నెంబరు 377/2 లో య.1.41 (0.47+0.47+0.47) సెంట్లు, మా క్లయింట్లులో 4 టు 6 వార్లకు వారి పూర్వీకుల ద్వారా సర్వే నెంబరు 377/1లో సంక్రమించిన య.0.58 (0.19+0.19 + 0.20) సెంట్లు, మా క్లయింట్లులో 7 వ వారికి వారి పూర్వీకుల ద్వారా సర్వే నెంబరు 377/1లో సంక్రమించిన య.0.58 సెంట్లు, మా క్లయింట్లులో 8 వ వారు తే.13.07.1983దిన రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 2681/1983రు ద్వారా, కొనుగోలు చేసి మా క్లయింట్లులో 8 టు 9 వార్లకు సర్వే నెంబరు 375/10లో హక్కు గల య.0.25 (0.1250 +0.1250) సెంట్లు, సర్వే నెంబరు 375/11లో హక్కు గల య. 0.57 (0.2850+0.2850 సెంట్లు, మా క్లయింట్లులో 10 వ వారికి వారి పూర్వీకుల ద్వారా సర్వే నెంబరు 375/14లో సంక్రమించిన య.0.78 సెంట్లు, మా క్లయింట్లులో 11 వ వారికి వారి పూర్వీకుల ద్వారా సర్వే నెంబరు 375/9లో సంక్రమించిన య. 0.76 సెంట్లు, మా క్లయింట్లులో 12 వ వారికి రిజిష్టర్డ్ పార్టీషన్ దస్తావేజు నెం. 8587/2013రు ద్వారా సర్వే నెంబరు 375/8లో సంక్రమించిన య. 0.37 సెంట్లు, మా క్లయింట్లులో 13వ వారికి వారి పూర్వీకుల ద్వారా సర్వే నెంబరు 375/7లో య. 0.45 సెంట్లు, మా క్లయింట్లులో 14 వ వారికి వారి పూర్వీకుల ద్వారా సర్వే నెంబరు 375/15లో సంక్రమించిన య. 0.36 సెంట్లు, మరియు సర్వే నెంబరు 375/19లో సంక్రమించిన య. 0.23 సెంట్లు, మా క్లయింట్లు పేర్లుతో రెవిన్యూ రికార్డులలో నమోదు కాబడి, మా క్లయింట్లు ప్రత్యేక స్వాధీనానుభవములో కలిగి సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచున్నారు. ప్రస్తుతం మా క్లయింట్లు, మరియు వారి భాగస్థులు అందరు కలసి వారి అవసరముల నిమిత్తం పై తెల్పిన భూమిని యేకప్రదేశముగా గాని, విడివిడిగా గాని యితరులకు విక్రయించుటకు సిద్ధంగా ఉండియున్నారు. కావున క్రింది షెడ్యూలు దాఖలాస్థిపై ఎవ్వరికైనా నను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు గాని, హక్కులుగాని, తాకట్లుగాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన పదిహేను (15) రోజులు లోపల వ్రాతపూర్వకమైన ఆధారములతో క్రింది అడ్రసుకు తెలియపరచవలెను. లేనియెడల సదరాస్తి నిర్వివాదమైన ఆస్తియని ధృవపరచుకొని మా క్లయింట్లు, సదరాస్తిని యితరులకు విక్రయించి వారి పేరున రిజిస్ట్రరు పత్రములు వ్రాయగలవారు. తదుపరి సదరాస్తిపై ఎటువంటి ఆక్షేపణలు వచ్చిన యెడల అట్టివి చెల్లనేరవు మరియు మా క్లయింట్లు మరియు వారి యొక్క కొనుగోలుదార్లను బద్ధపరచజాలవు అని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు : ప్రకాశంజిల్లా, - ఒంగోలు స.రి. యిలాకా - ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ లిమిట్స్ - త్రోవగుంట గ్రామ స. నెం. 377/2రులో య. 1.41 సెంట్లు, స.నెం. 377/1రులో య. య.1.16 సెంట్లు, స.నెం.375/10రులో య.0.25 సెంట్లు, స.నెం. 375/11రులో య.0.57 సెంట్లు, స. నెం. 375/14రులో య.0.78 సెంట్లు, స. నెం. 375/8రులో య. 0.22 సెంట్లు, స. నెం.375/9రులో య. 0.76 సెంట్లు, స.నెం. 375/8రులో య. 0.37 సెంట్లు, స.నెం.375/7రులో య. 0.45 సెంట్లు, స. నెం. 375/15రులో య. 0.36 సెంట్లు, స.నెం.375/19రులో య. 0.23 సెంట్లు, వెరశి ఏకప్రదేశంగా గల య. 6.34 సెంట్లు భూమికి హద్దులు : తూర్పు : సర్వే నెం. 376రులో భూమి కొంతవరకు, వాగు కొంతవరకు. దక్షిణం : పోకూరి సాగర్ కుమార్ భూమి. పడమర : రోడ్డు కొంతవరకు, చింతలపూడివారి చెరువు కొంతవరకు. ఉత్తరం : ముదిగొండ వాగు.

స్థలం : ఒంగోలు
తేది : 12-08-2023

బొడ్డు రామలింగం, AP/1697-A/1992
బోడపాటి శ్రీనివాసరావు AP/903/2010
బృందావన్ నగర్, శ్రీ సాయి ఎన్క్లేవ్,ఒంగోలు.
ఫోన్: 9866588599.